చిన్నప్పటి నేస్తాలు

- ము. వీరభద్ర శాస్త్రి

చల్లటి గాలి - తెరలు తెరలుగా వీస్తున్నది. సాయంకాలపు నీరెండ పడి పచ్చటిగడ్డి కంటికి చాలా ఇంపుగా కనిపిస్తున్నది. పార్కులో సిమెంటు బెంచిమీద కూర్చొని ఉన్నాను. నా వెనకనే ఎత్తుగా క్రోటన్సు మొక్కలు పెరిగి ఉన్నాయి ఆ మొక్కలకు అవతలప్రక్క చిన్నపిల్లలు హుషారుగా కేకలు పెడుతూ ఆడుకుంటున్నారు. 'దూరంగా రేడియో సంగీతం పాడుతున్నది.

చీకు, చింత లేని పిల్లలు- అమ్మ, నాన్న, అన్నయ్యలు, అక్కయ్యలు ముద్దు చేసే పిల్లలు - ముద్దు ముద్దుగా ముచ్చటగా ఆడుకుంటున్నారు.

"నేను రాజకుమారుణ్ణి. నీవు మంత్రగాడివి" అంటున్నాడొక అబ్బాయి.

నా చిన్నప్పుడు, నేనూ రాజకుమారుణ్ణి అనుకొనే రోజులలో, నేనూ ఇటువంటి కథలు విన్నాను. ఇటువంటి ఆటలు ఇలాగే - ఆడుకున్నాను. అవన్నీ గురుతు వస్తుంటే ఏదో చెప్పరాని ఆనందంతో నా కళ్లు చెమర్చినాయి.

నెయ్యి ఎక్కువగా వేసి, ముద్దలు కలిపి చేతిలో పెడుతూ మా అమ్మమ్మ కథలు చెప్పేది. ఆ కథ వినకపోతే, అన్నం నయించేది కాదు. నోట్లోఉన్న ముద్ద నమలాలో, చెప్తున్న కథకు ఊకొట్టాలో తెలియక, ఆలోచన చేమలక, ఉక్కిరి బిక్కిరి అయ్యేవాణ్ణి ఆ కథలోని రాజకుమారులలాగా ఎన్నెన్నో అనుకున్న విషయాలు సాధించాలని, అలాంటివి నిజంగా జరిగితే ఎంత బాగుంటుందో అని ఆశలు, ఊహలు చేసేవాణ్ణి. ఇప్పుడు గుర్తుకువస్తుంటే నవ్వు వస్తున్నది.

ఆ కథలు జరిగిన కాలంలో నేనూ ఉండిఉంటే—నేను సాహసాలు చెయ్యకపోయినా, చేసిన ఆ రాజకుమారుల ప్రక్కన తిరుగుతూ ఉంటే - ఎంత బాగా ఉంటుంది?

అవన్నీ ఆలోచించినకొద్దీ వళ్లు ఎంచేతో మైకం కమ్ముతున్నది. మనస్సు తేలిపోతున్నది - రెక్కలు విప్పుకొని స్వేచ్ఛగా ఎత్తయిన ఆకాశంలో విహరించే పావురం లాగా ఎగిరిపోతున్నది. చిత్రవిచిత్రములయిన వాద్య ధ్వనులు సన్నగా వినిపిస్తున్నాయి.

ఏదో ఒక పట్టణం. ఆ పట్టణంలో ఒక యిల్లు. ఆ యిల్లు పూరి గుడిసెనో, పెంకుటిల్లో తెలియటం



లేను ఆ యింటిముంగిటికి వెళ్లాను ఒక ముసలమ్మ కనిపించింది.

"ఏ ఊరు నాయనా మనది?" అని అడిగింది

నాకు నోటి వెంట మాట రాలేదు. కళ్ళప్పగించి చూస్తూ నిలబడ్డాను.

"ఏ ఊరయితే ఏంలే నాయినా! చాలా అలిసి పోయినట్లున్నావు. లోపలికి రా! అన్నం తిందువుగాని" అన్నది.

ఆ మాటలలో ఏమి శక్తి ఉన్నదో గాని, నేను అవునని గాని కాదని గాని అనలేకపోయినాను. నాకు వేరే ఏ ఆలోచనా తట్టలేదు. మాట్లాడకుండా ఆమె వెంట లోపలికి వెళ్ళాను

నాటకంలో వేషంలాగా ఖరీదైన పట్టుగుడ్డలు తొడుక్కొని, ఆభరణాలు పెట్టుకొని ఉన్న ఒక బాలాకుమారుడు పదహారేండ్ల వాడు కనిపించాడు. ఎంతో ఉత్సాహంగా ఉన్నాడు తూనీగలా తేలి పోతున్నాడు

"అమ్మలాగ ఆదరించి అన్నం పెట్టావు. ఈ వరహా తీసుకో!" అంటూ ఆమె చేతికిచ్చాడు.

నేనెప్పుడూ వరహా చూడలేదు ఎట్లా ఉంటుందో చూడాలని చిన్నప్పుడు చాలా కోరికగా ఉండేది. మా అమ్మమ్మని రెండు మూడు సార్లు అడిగాను. కాని ఆమె చెప్పలేదు. ఇప్పుడయినా చూద్దామనిపించింది కాని అది కనిపించలేదు. అది తీసుకొని రొండిన పెట్టుకొని, ఆమె "మా నాయినే!" అంటూ అతని చెక్కిలి నిమిరి మెటికలు విరుచుకున్నది.

కుమారి ఆవలూరి శాంత (11 సం)
(ఎమ్ ఎస్ శైవగారి శిష్యురాలు మదరాసు ఆంధ్ర బాలానంద సంఘంలో భరతనాట్య పోటీలలో బహుమతి పొందది)

★ చిన్నప్పటి నేస్తాలు ★

"అయితే, పెద్దమ్మా! ఏమిటి ఊళ్లో విశేషాలు?" అని అడిగాడు ఆ అబ్బాయి. నేను ఆశ్చర్యంగా ఆమెవంక చూశాను. ఆమె అతనితో చెప్తున్నది.

"విశేషాల కేమిటి నాయనా! చాలా ఉన్నాయి. ఇక్కడికి నూరామడ దూరంలో ఒక పట్టణం ఉన్నది. ఆ పట్టణానికి రోజూ రాత్రి పూట ఎక్కడినుంచో ఒక పులి వచ్చి అందరినీ భక్షిస్తున్నది. పట్టణంలో వాళ్లు నిద్రాహారాలు మానేశారు. ఆ పులిని చంపిన వాళ్లకి కూతురి నిచ్చి పెళ్ళి చేసి అర్ధ సింహాసనము ఇస్తానని ఆ పట్టణమేలే రాజు చాటింపు చేయించాడుట. అదే విశేషం."

"సరేలే పెద్దమ్మా! నేను పోయి వస్తా," నంటూ ఆ అబ్బాయి మాయమైనాడు. నే నక్కడ ఉన్నమాటైనా గమనించలే దతడు.

"ఆ అబ్బాయి ఎవరు పెద్దమ్మా?" అని అడిగాను.

"ఏమో నాయనా!"

చెమ్మచెక్క చేరడేసిమొగ్గ

లంక రామకృష్ణ (14 సం॥)—రాజమండ్రి.

"ఎక్కడికి వెళ్ళాడిప్పుడు?"

"ఆ పులిని కొట్టి పులిరాజు కూతురిని పెళ్ళాడటానికి పోయిఉంటాడు."

"నూరామడ దూరంపోయి, ఆ పులిని కొట్టాడా?"

పెద్దమ్మ నవ్వింది. "మా యింటికి రోజూ ఎంతెంతమందో అబ్బాయిలు వస్తూపోతూ ఉంటారు. ఎంత చురుకైనవాళ్ళని? ఆ ఎదురుగా ఒక పెద్ద మేడ ఉన్నది చూడు. ఆ ఇంట్లో అబ్బాయి..."

చూశాను. ఎదురుగా ఒక బంగారు మేడ కనిపించింది. అంతకు ముందు దాన్ని నేను చూడనే లేదు.

"...ఇక్కడికి దక్షిణంగా అరవై ఆమడదూరంలోఉన్న బ్రహ్మరాక్షసిని చంపి, ఒక రాజకుమార్తెని చెరవిడిపించుకొని వచ్చి పెళ్ళి చేసుకోలేదూ?"

ఇలాగే ఇంకెంతమంది? మా యింట్లోఉండి మా ఆవులు మళ్లేస్తూ ఉండే అబ్బాయి దేవకన్యను, నాగకన్యను, వరుణ కన్యను, అగ్ని కన్యను పెళ్ళిచేసుకొని హాయిగా హంసతూలికా తల్పముపైన శయనించి సేవ చేయించుకుంటున్నాడు. ఆవుగో ఆవీధిలోఉన్న అబ్బాయి వెంట్రుకమీదిగా కోటగోడ ఎక్కి, అలా చేసిన వాడినిగాని పెళ్లి చేసుకోనని భీష్మించుకు కూర్చున్న రాజుగారమ్మాయిని చక్కా పెళ్లి చేసుకున్నాడు."

"అవునవును పెద్దమ్మా! ఇవన్నీ కథలలో విన్నాను చిన్నప్పుడు."

"అవునులే మీరంతా చిన్నప్పుడు వినేఉంటారు. ఆ కథల్లోవాళ్ళందరిని నే నెరుగుదును నాయనా! అంతా ఇక్కడే ఉన్నారు. ఈ వీధి వీధిఅంతా రాజులే ఉన్నారు. ప్రతి రాజుకూ ఒక్కడే కొడుకు. అదీ లేక లేక పుట్టినవాడు. పదహారేళ్లు వచ్చేసరికి అన్ని విద్యలూ నేర్చిన వారు. రకరకాల సాహసాలు చేసిన వారు."

"మరి ఒక కథలో 'అనగా అనగా ఒకరాజు. ఆ రాజుకు ఏడుగురు కొడుకులు.' అని చెప్తుంటారే. ఆ రాజో?"

"ఆ రాజూ ఉన్నాడు. ఆ ప్రక్క వీధిలోనే ఆ రాజు ఇల్లు. ఆ ఇంటి పక్కనే ఇంకో రాజు. ఆ రాజుకూ ఏడుగురు కొడుకులే."

"ఏడు మల్లెపూల ఎత్తు రాజకుమార్తెలు?"

"వాళ్ళూ ఉన్నారు. హాయిగా వాళ్ళందరూ పెళ్ళిళ్లు చేసుకొని మొగుళ్ళతో హాయిగా కాపురాలు చేస్తున్నారు. నాకు బాగా గుర్తుంది. ఒక రాజకుమారుడే - కీలుగుఱ్ఱం ఎక్కి తిరుగుతుండే వాడు.



★ చిన్ననాటి నేస్తాలు ★

ఆ అబ్బాయి ఒక అమ్మాయిని చేసుకున్నాడు. ఇంకొక అబ్బాయేమో కంచురథం ఎక్కి వచ్చాడు. అతడింకో అమ్మాయిని చేసుకున్నాడు. ఆ ఏడు మల్లెపూల ఎత్తు పిల్లలంతా అవతల పేటలో ఉన్నారు. గుర్తు చెప్తాను విను. నీవు ఏ దారివెంట వచ్చావు ముందు చెప్పు."

"తెలియదవ్వా! ఎలా వచ్చానో ఏమో ఇక్కడికి."

"బాగుంది. నీవు వచ్చిన దారే నీకు తెలియదంటావా?" అంటూ పెద్దమ్మ బోసినోటితో నవ్వింది.

"నిజంగానే అవ్వా! వీళ్లందరిని గురించి నేను విన్నాను. అయితే వాళ్ళని ఎప్పుడూ చూడలేదు. రాత్రిపూట ఏదయినా ఆలోచిస్తూ పడుకొని నిద్దరపోతే అవే కలలోకి వస్తాయని అనుకుంటుంటే విన్నాను. ఎన్నిసార్లో ఆలోచించుకుంటూ పడుకున్నాను గాని ఎప్పుడూ కలలు రాలేదు."

అవ్వ మళ్ళీ నవ్వింది.

"పోని ఇప్పుడు నిజంగా చూడ వచ్చునుగా! అటు చూడు ఒక దారి ఉన్నది. ఆ దారివెంట పోయి కుడి చేతిప్రక్కకి తిరుగు అక్కడ..."

దారికోసం చూశాను. మసక మసకగా కన్పించింది. నీటిలో నీడ చూస్తూఉండగా, గాలికి నీరు కదల బారి, నీడ కదిలిపోయినట్లు దారి మాయమైంది.

"అవ్వా! ఇదేమిటి నాకు కనిపించటంలేదు" అంటూ కళ్లునులుముకొని చూశాను. అటు దారి మాయమైనట్లే ఇటు పెద్దమ్మ మాయమైంది. అవ్వ నవ్విన బోసి నవ్వొక్కటే తెల్లతెల్లగా మెరుస్తూ కనుమాసిపోయింది.

ఈవాళయినా వారందరినీ చూడగల్గుతున్నానన్న ప్రస్తుతపు ఆశ అడుగంటిపోయింది. ఎప్పటికయినా చూస్తే బాగుండునన్న చిన్ననాటి ఆశ రెట్టింపు అయింది.

ఆ కథలలో వాళ్ళందరూ ఒక్కచోటే ఉన్నారు. ఒకే పట్టణంలో ఉన్నారు. ఒక్కొక్క రకంవాళ్లు ఒక్కొక్క వీధిలో-వాళ్ళనుగురించి నేను నా చిన్నప్పుడు విన్నాను. మా నాన్న ఆయన చిన్నప్పుడు విని ఉంటారు. మా తాతయ్యకూడా విని ఉండవచ్చు. మరి ఇంత పూర్వ కాలంవాళ్ళయిన ఆ కథలోనివాళ్లు ఇప్పుడు ఎట్లా ఉన్నారో కదా! వాళ్లు ముసలివాళ్ళయి ఉంటారా? అబ్బే! అయిఉండరు.

వాళ్లంతా ఎంత మంచివాళ్లు. నా చిన్ననాటి నేస్తాలు. నా ఒక్కడికేమిటి? అందరికి - అందరు చిన్న పిల్లలకి నేస్తాలే! ఒక్కొక్కరిని తలుచుకుంటే కళ్ళముందు కనిపిస్తున్నట్లు అనిపిస్తున్నది. మట్టితో ఎండు ఉండ, పచ్చి ఉండలు చేసి, నీలాటిరేవున చేరి అమ్మలక్కల కుండలు పగలగొట్టుతూ, అతికిస్తూ ఉండిన రాజకుమారులిద్దరు - చింతకాయ పచ్చడి అన్నం, పెరుగన్నం వెంట తీసుకొనిపోయి, అడవుల వెంట ప్రయాణంచేసి, పులి తీసుకొనిపోయిన చెల్లెలిని విడిపించుకొని

రావల్గాన్



గ్లూకోజు, మంచి పాలు, చక్కెర వీటితో తయారై, చేతితో తాకబడక, యంత్రంతో ప్యాకింగ్ కాబడినవి "రావల్గాన్" మిఠాయిలూ, టాఫీలూ గత పది సంవత్సరములుగా ప్రసిద్ధి చెందినవి.

ఉచిత బహుమతుల కేటలాగ్ కొరకు వ్రాయండి.

నెమిచంద్ పారసమల్ & కో.,
128-వీ, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

పిచ్చుకమ్మ సంకెళ్లు

— కోకా సీతారామారావు (8)

ఒక ఊరిలో ఒక రైతు వుండేవాడు. అతనికి కొద్దిగా పొలముండేది. అతనిపై శనిదేవతకి అకారణంగా ఆగ్రహం కలిగింది. వానాకాలం రాగానే రైతులంతా పొలం దున్ని గింజలుజల్లారు. మన రైతు రామయ్యకూడా అందరిలాగా తనకున్న కాస్త పొలందున్ని జొన్నలు చల్లాడు.

శనిదేవుడు వానలనిచ్చే కార్తెలన్నిటినీ పిలిచి, రామయ్య పొలంమీద ఒక చుక్కయినా కురవకూడదని ఆజ్ఞాపించాడు. చిత్తకార్తె వాన చిటపట చినుకులేగదా, దానికేమిటి చెప్పేది అని దాన్ని మాత్రం పిలవలేదు. అన్ని కార్తెలు రామయ్య పొలం తప్పించి అన్ని పొలాలమీద కురిసిపోయాయి. రామయ్య పొలం మాత్రం వాన లేక బీడుపడింది. ఇంతలో చిత్తకార్తె వచ్చింది. అది ఈ పొలం చూచి దీన్ని నావంతుకు తలివా కార్తులు వదిలాయి గాబోలని తన వానంతా అక్కడే గుమ్మరించింది. ఈ వానధాటికి పొలం బాగా తడిసి చక్కగా మొలకెత్తి మంచి పైరయింది. ఇది శనిదేవుడికి తెలియదు.

రామయ్య యిక్కడైనా తనను ప్రార్థిస్తాడేమోనని చూడ్డానికి శనిదేవుడు బయలుదేరాడు. తీరా చూస్తే రామయ్య పొలం అందరి పొలాలకంటె ఏపుగా ఎదిగి బరువైన కంకులు వంగి వున్నాయి. శనిదేవుడు ఆశ్చర్యపోయాడు. సరే జరిగిందేదో జరిగిపోయింది, ఈ కుప్పకు కుంచెడే రావాలని శపించి పోయాడు. ఈ సంగతి అక్కడే కంకులమీద కూర్చున్న ఒక బుల్లి పిచ్చుక విన్నది.

పాపం! రామయ్య పాడైపోతాడే, కుప్పవేయకుండా చూడాలని తలచి, మెల్లిగా రామయ్య దగ్గరకు చేరి, "ఓ రామయ్యా! నీవు చేసుకోసి కుప్పవేస్తే, కుంచెడే రాలాలని శనిదేవుడు శపించాడు. కాబట్టి ఏమి చేస్తావో మరి" అని చెప్పి దక్కాపోయింది

ఇది విని రామయ్య కుప్పకు కుంచెడన్నాడుగదా, మొక్కమొక్కకు కుప్పవేసి రాలుద్దామని మొక్క మొక్క రాల్చాడు. కుప్పలా మొక్కలు కట్టాడు గాబట్టి, మొక్క మొక్కకు కుంచెడు గింజలు రాలాయి. దాంతో చేనంతటికీ బండ్లతో గింజలయ్యాయి. బండ్లమీద బస్తాలు బయలుదేరాయి. మళ్ళీ శనిదేవుడు చూడ్డానికి వచ్చాడు. బండ్లతో బస్తాలు పోతున్నారు. దివ్యదృష్టితో చూచి పిచ్చుక చేసిన పని గ్రహించాడు. "ఛీ! పాడు పిచ్చికా! నా పనికి నీవు అడ్డమొచ్చావు! నీవు నడవలేకుండా నీ కాళ్ళకు సంకెళ్ళు పడాల"ని శపించిపోయాడు. అప్పటి నుండి పిచ్చుక గెంతుటేగాని నడవలేదట. అదిపోయి రామయ్యతో చెప్పుకొని ఏడ్చిందట. "పోనీలే! బుల్లి పిచ్చికా! నిన్ను నేను

వచ్చిన రాజకుమారులు, ఇవన్నీ ఆలోచిస్తుంటే నవ్వొస్తున్నది, దుఃఖం వస్తున్నది.

గాలిలో చుట్టూ అలికిడి అయి ట్లు అనిపిస్తున్నది. కథలలోనివా ంతా నాకు కనిపించకుండా నా చుట్టూ నిలబడి నన్ను చూస్తున్నట్లు తోస్తున్నది.

నాకు సిగ్గనిపించింది. తలవంచుకున్నాను. క్రమంగా నా మనస్సు బరువెక్కింది. మైకం విడిపోయింది. గాలి వంటికి తగిలింది. రేడియో సంగీతం చెవులలో పడింది.

"ఈసారి నీవే మంత్రగాడివి. నేను రాజకుమారుణ్ణి" అంటున్నాడు క్రోటన్సు వరుస వెనుకనుండి ఒక అబ్బాయి. ★